# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 09 పేజీలు - 6 మంగళవారం 03 డిసెంబర్ 2024


## కేసీఆర్ ఒక మొక్క కాదు.. వేగుచుక్క : కవిత

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి, ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.



## సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం

తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 2: దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబర్ 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం దట్టమైన పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన కోర్టు భద్రతా సిబ్బంది.. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనతో 11వ నంబర్ గదిలో జరగాల్సిన బెంచ్ విచారణలను తాత్కాలికంగా రద్దు చేశారు.

## తెలంగాణ సమాజమే
# మా కుటుంబం

- పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?
- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం
- ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- హైదరాబాద్‌లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్దిగృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య

వివరాలు 2లో

## మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల
# నియామకం

- పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ
- నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్న ఇరువురు
- సీఎంగా ఫడ్నవీస్ దాదాపుగా ఖరారు!




## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

- పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2: ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే

వివరాలు 2లో



## మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ


- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు ఒకలా రేవంత్
- రెండు నాల్కల ఆణిముత్యాల విడుదల
- రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టాడు : మాజీ మంత్రి హరీశ్‌రావు

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2: పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్ఆర్ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు,

వివరాలు 2లో


## 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు




## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి దూసుకెళ్లిన లారీ
- ముగ్గురు చిరు వ్యాపారలు దుర్మరణం



తొలి అక్షరం/వికారాబాద్,డిసెంబర్ 2: రంగా రెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజి వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. లారీ బీభత్సంతో ఈ ప్రాంతం భీతావహంగా మారంది. హైదరాబాద్ –బీజాపూర్ రహదారి పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి లారీ దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దూసుకొస్తున్న లారీని

వివరాలు 2లో

## నన్ను కాల్చి చంపినా నేను పేదల పక్షానే ఉంటా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్




## కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సిఎం రేవంత్




తొలి అక్షరం/సిద్దిపేట,డిసెంబర్ 2: సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారం భించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బం దిని అడిగి తెలుసుకున్నారు. రేవం త్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజ కవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాం గ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందో ళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

# జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

**● మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 2:** జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.


# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న ఈ లారీ ఢీకొట్టడంతో చెట్టు నేలకూలింది. ఈ ఘటనతో హైదరాబాద్– బీజాపూర్ రహదారిపై భీతావహ వాతావరణం నెలకొంది. లారీ సృష్టించిన బీభత్సంలో మృతులను రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్)గా గుర్తించారు. ఈ ఘటనలో మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గమనించిన కూరగాయల వ్యాపారులు పరుగులు పెట్టారు. రంగంలోకి దిగిన పోలీసులు కూలిన చెట్టును జేసీబీతో పక్కకు తొలగించారు. ఘటనాస్థలానికి కి.మీల దూరంలో ఆదివారం కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొని బీడీఎల్ ఉద్యోగి దంపతులు దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును విస్తరించాలని ఏళ్ల తరబడి కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 2:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో–యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభ తరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది. '2019 లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మా త్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటి కి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.

# తెలంగాణ సమాజమే మా కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్‌ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్‌ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్లెస్? నోట్?లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్?లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్? తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్? బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్?కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు. వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్?కౌంటర్? ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్?కౌంటర్? జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్?కౌంటర్?పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

# మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

(మొదటి పేజీ తరువాయి)

పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్‌ఆర్‌ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్‌ఎస్ హయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

**● పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ**

**● నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్న ఇరువురు**

**● సీఎంగా ఫడ్నవీస్ దాదాపుగా ఖరారు!**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 2:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీఎం పదవి ఎవరు చేపట్టాలన్న అంశం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది. దీనిపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించడంతో... మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చిన తొమ్మిది రోజుల తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ఓ కొలిక్కి రానుంది. ఈ క్రమంలో బీజేపీ అధిష్ఠానం ఇద్దరు పరిశీలకులను నియమించింది. మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకులుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను ప్రకటించారు. వీరిద్దరూ ముంబయి వెళ్లి మహారాష్ట్ర నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్నారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ దాదాపుగా ఖరారైనట్టే. నూతన సీఎం బీజేపీ నుంచే వస్తారని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఇప్పటికే తమ వైఖరి వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఫడ్నవీస్ పేరును ప్రకటించడం లాంఛనమే. గురువారం నాడు ప్రమాణస్వీకారోత్సం ఉంటుందని సమాచారం. ముంబయిలోని ఆజాద్ మైదాన్ లో ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, బీజేపీ ఎమ్మెల్సీ ప్రవీణ్ దరేకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను నేడు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయస్థాయి అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని తెలుస్తోంది.

# నన్ను కాల్చి చంపినా నేను పేదల పక్షానే ఉంటా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 2 :** సీఎం రేవంత్ రెడ్డి.. మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇక అసలు విషయానికొస్తే.. మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు..? అదీ ఆమెకు టైంకు జీతాలు ఇవ్వకుండా..? అని ఆర్ఎస్పీ నిలదీశారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు..? హయత్ నగర్‌లో ఇంటర్మీడియట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. వాళ్లు పరీక్షలు ఎట్ల పాసైతరు? మీ పిల్లలకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా? ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడలేని పరిస్థితి దాపురించిన పరిస్థితిని మీరెట్ల చూస్తరు? అని రేవంత్ రెడ్డిని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# బ్రిడ్జి పనులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి: బాణాల రాజన్న



**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 02:** పురుషోత్తమాయగూడెం బ్రిడ్జికి ఇరువైపులా వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి భాణాల రాజన్న మాట్లాడుతూ ఇరువైపులా రోడ్డు ధ్వంసం అయి మూడు నెలలు అవుతున్న కూడా ప్రభుత్వం రోడ్డు నిర్మించకపోవడం ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది అనీ వారు అన్నారు అదేవిధంగా ఈ బ్రిడ్జి దగ్గర తరచూ టూవీలర్ ఆక్సిడెంట్లు, ఫోర్ వీలర్ యాక్సిడెంట్లు కూడా తరచుగా అవుతున్నాయి, బ్రిడ్జి దగ్గర వెళ్లే వెహికల్స్, కూడా ఒక క్రమ పద్ధతిలో వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది అని వారు వివరించారు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే, బ్రిడ్జికి రోడ్డుకు ఇరువైపులా ఖరాబు అయినటువంటి, రోడ్డు పనులు తక్షణమే పోయించి బాటసారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బోడపట్ల రాజశేఖర్ కందాల రమేష్ వీరయ్య గారు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 02:** దంతాలపల్లి మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఆనపర్తి వీరన్న జన్మదిన సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిల్ల నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఉడుగుల ఐలేష్, గౌరవ అధ్యక్షులు భూపతి కాశయ్య, కొండ వెంకన్న, కారు పోతుల రాములు, పడిదం నరేందర్, సామాజిక సేవ కార్యకర్త సేను రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎచ్పిసిఎల్ ఆధ్వర్యంలో మా వంటగది మా బాధ్యతపై అవగాహన సదస్సు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్2:** హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (ఎచ్పిసిఎల్) ఆధ్వర్యంలో సోమవారం హనుమాకొండలోనీ పబ్లిక్ గార్డెన్ లో (అప్న రాసోయి అప్న జిమ్మదరి) మా వంటగది మా బాధ్యత అనే విషయం పట్ల ఎల్పిజి వినియోగదారుల భద్రతప్కై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెట్రోలియం మంత్రిత్వశాఖ నుండి మార్గదర్శకాల మేరకు విభిన్న ప్రాంతాలనుండి మహిళలు ఈ కార్యక్రమములో పాల్గొనడమే కాక పలువురు ప్రముఖులు హాజర్కైన వారిలో ఫెడరేషన్ ఆఫ్ ఎల్జిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు,గ్రామీణ తపాలా ఉద్యోగులు యూనియన్ జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వర్ల,ఎచ్పిసిడిఎల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఎన్.అశోక్,డిడిడబ్ల్యూ రాజమణి,పిడిపిఓ విద్యా,డిపిఆర్ఓ రైయాజ్ అలీ,స్థానిక ఎల్పీజీ పంపిణీదారులు పాల్గొన్నారు. ఈ సందర్భములో మహిళలకు వంటల పోటీలు పెట్టడం,విజేతలకు తగు బహుమతులివ్వడం జరిగింది. విజేతలకే కాకుండా గ్యాస్ వాడకంలో తీసుకోవ్వలసిన జాగ్రత్తల గురించి తెలిపిన మహిళలందరిని తగిన రీతిలో సత్కరించారు. ఎచ్పిసిఎల్ వరంగల్ సేల్స్ ఆఫీసర్,అమర్త్య దాస్, చమురు కంపెనీల తరపున పర్యవేక్షణ చేయడం జరిగింది.



# నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌ని కోరిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిలు






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 02:** నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టిన కెనాల్ కాలువలు, ఆయా గ్రామాల రోడ్ల మరమ్మతులు, మార్కెట్ల అభివృద్ధికి గాను, పెండింగ్ లో ఉన్న పనులకు గాను నిధులు కేటాయించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి సోమవారం పలు వినతులతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అంతేకాకుండా రైతుల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల మిగిలి ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయాలని పలు రైతుల నుండి వినతులు వస్తున్నాయని వాటిని పూర్తిస్థాయిలో మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు యశస్విని ఝాన్సీ రెడ్డిలు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, మహాలక్ష్మి పథకం, వరి ధాన్యానికి క్వింటాలకు 500 బోనస్ వంటి సంక్షేమ పథకాలతో ప్రజల నుండి అనూహ్యమైన స్పందన వస్తుందని ప్రజలంతా నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధి కి కావలసిన నిధులను త్వరలో మంజూరీ చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్2:** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి,సంబధిత అధికారులతో కలిసి సోమవారం ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,లేదా వారికి కావలసిన సమాచారం అందించాలని కోరారు. ఈ సోమవారం వివిధ సమస్యలపై (104) దరఖాస్తు చేశారు. అందులో నెల్లికుదురు మండలం, రాజుల కొత్తపల్లి గ్రామం కు చెందిన బొల్లంపల్లి వెంకన్న, తన భూమి వేరే వ్యక్తి పేరుపై పడిందనీ తన పేరు మీదికి మార్చవలసిందిగా దరఖాస్తు చేశారు. నరసింహులపేట మండలం, బోడక తండా వాసులు తమకు అంగన్వాడి టీచర్ ను నియమించవలసిందిగా దరఖాస్తు చేశారు. పెద్ద వంగర మండలం, వడ్డే కొత్తపల్లి కి చెందిన లావుడ్యా మోహన్ బాబు, ధరణి పోర్టల్ లో భూమి రిజిస్ట్రేషన్ కోసం పెట్టిన దరఖాస్తును రద్దు రద్దు చేయాలని దరఖాస్తు చేశారు. గూడూరు మండలం, గోపాలపురం కు చెందిన గుండ దుర్గమ్మ, పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేశారు. మరిపెడ మండలం, చిల్లంచర్ల గ్రామానికి చెందిన తన భూమి తప్పుగా నమోదు అయిందని సరి చేయాలని దరఖాస్తు చేశారు. మహబూబాబాద్ మండలం గుమ్ముడురు కు రైతు చిట్యాల పద్మ, తన భూమిలో నుండి అనుమతి లేకుండా రోడ్డు వేస్తున్నారని నిలిపివేయవలసిందిగా దరఖాస్తు చేశారన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీఈవో ఏ.రవీందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ మరియన్న, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి మైనింగ్ వెంకటరమణ, డిఎఫ్ఓ అన్న వీరన్న, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్, సిడిపిఓ శిరీష, కలెక్టరేట్ సూపర్డెంట్లు మదన్ గోపాల్, భద్రకాళి, బాలకృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖని బజార్ బందులో పాల్గొనండి: మాజీ ఎమ్మెల్యే చందర్




**తొలి అక్షరం/గోదావరిఖని: డిసెంబర్ 2:** గోదావరిఖని, ఎన్టీపీసీ, లక్ష్మీనగర్ లలో జరుగుతున్న రోడ్డు వెడల్పు కూల్చివేతలకు గురి అయ్యే చిరువ్యాపార సంస్థలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ 3న మంగళవారం గోదావరిఖని, ఎన్టీపిసిలో జరిగే బజార్ బంద్ లో వ్యాపారులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. సోమవారం స్దానిక లక్ష్మి నగర్ లో చందర్ కార్యకర్తలతో కలిసి బజారు బంద్ విజయవంతం చేయాలని వ్యాపారులను కొరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో గోదావరిఖని, ఎన్టీపిసి లో పాలకుల అభివృద్ధి పేరిట విద్వసం సృష్టిస్తూ వ్యాపారులను, చిరు వ్యాపారులకు ఎటువంటి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా వారి వ్యాపార సంస్థలను కూల్చివేయడం దుర్మార్గం అన్నారు. చిరువ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు పోరాడుతని మంగళవారం బజరుబంద్ కు వ్యాపారులు ప్రజలు పాల్గొని జయపద్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు గాదం విజయ, జనగామ కవిత సరోజినీ, బాదె అంజలి, బిఆర్ఎస్ నాయకులు మూల విజయ రెడ్డి, చల్లా రవీందర్ రెడ్డి, నారాయణదాసు మారుతి, సట్టు శ్రీనివాస్, జడ్సన్, తిమ్మెతి, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ, ముద్దసాని సంధ్యారెడ్డి, ఆవునూరి వెంకటేష్, స్వప్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘుకు ఘన సన్మానం

- కోచ్ అథ్లెట్ గిరిని అభినందించిన ముదిరాజ్ సంఘం నాయకులు







**తొలి అక్షరం/షాద్ నగర్ డిసెంబర్ 02 :** షాద్ నగర్ యువ సైనిక్ డిఫెన్స్ అకాడమీ కోచ్ అథ్లెట్ గిరి ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘును పట్టణంలోని మినీ స్టేడియం వద్ద ముదిరాజ్ సంఘం నాయకులు, క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. పట్టుదల క్రమశిక్షణతో తామనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని, అందుకు నిదర్శనం ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘునేనని అన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘును, శిక్షణ ఇచ్చిన కోచ్ అథ్లెట్ గిరిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై రఘుతో పాటు ఆయన సోదరుడు జర్నలిస్టు కృష్ణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు అంచ రాములు, తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ... కృషి పట్టుదల సాధించాలనే దృఢ సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరు ఎస్సైగా సెలెక్ట్ అయిన రాఘవేందర్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సంఘం తరపున పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ విజయానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన గిరి కోచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుడుముల బాల్ రాజ్ మండల అధ్యక్షులు, గౌరవ సభ్యులు చెట్ల వెంకటేష్, కార్తీక్, రవి, మధు, హరీష్, మల్లేష్, కిరణ్, అనిల్, శ్రావణ్, సురేష్,సతీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్స్‌కు ఇచ్చిన హామీలు ఏమైనట్లు.??

- టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్త పల్లి రవి..
- ఈ నెల 7న ఆటో బంద్‌ను విజయవంతం చేయండి..



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 02:** ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు ఏమైనట్లు అని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)జిల్లా అధ్యక్షులు కొత్త పల్లి రవి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జాప్యం చేయడంలో ఆంతర్యం ఏమిటో ఆటో డ్రైవర్లకు తెలియ జేయవలసిన అవసరం ఉందని న్నారు. సోమవారం నెల్లికుదురు మండలం ఆలేరు స్టేజి వద్ద డిసెంబర్ 7న జరుగు ఆటోల బంద్ పోస్టర్ల ను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం రవి మాట్లాడుతూ,మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతూ ఫైనాన్స్ కట్టలేక దివాలా తీసిన ఆటో డ్రైవర్స్ 12 వేలు సహాయం చేస్తానన్న హామీ అమలు చేయాలని అన్నారు. మోటార్ వాహన కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి ఆటో డ్రైవర్ల ను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఖాళీలను భర్తీ చదువుకున్న నిరుద్యోగ యువకులు బ్రతుకుతెరువు కోసం ఆటో డ్రైవర్లుగా మారి కుటుంబాలను పోషించు కుంటున్నారని అన్నారు. వీరిలో అత్యధిక మంది దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల పేద లేనని వారిని ఆదుకోకపోతే ఆత్మహత్యలు మరింత పెరిగి ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో ఆటో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి ఇండ్ల మంజూరు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఓవి చట్ట సవరణ మోటార్ రంగానికి గొడ్డలి పెట్టులా మారిందని దానిని పూర్తిగా ఉపసంహరించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అనేక ఆటో సంఘాలు జేఏసీగా ఏర్పడి డిసెంబర్ 7 తారీఖున గడప తలపెట్టిన ఆటోల బంద్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షులు సట్ల నరేష్ నాయకులు కోరి శ్రీనివాస్ ముత్తయ్య అమీర్ జలంధర్ సాయిలు వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వాయు కాలుష్య నియంత్రణ... ఎయిడ్స్ నిర్మూలన అవగాహన సదస్సు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్2:** జాతీయ వాయు కాలుష్య నియంత్రణ దోనోత్సవ, ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంపై హనుమకొండ జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భద్రకాళి ఆలయ అర్చ్ ఆవరణ నుంచి కేఎంసీ వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జెండా ఊపి కార్యక్రమాని వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి,ప్రజా పాలన విజయోత్సవాల నియోజకవర్గం పర్యవేక్షకులు అరపెల్లి మోహన్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి, వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లా చెల్వాక గ్రామ సమీపంలో జరిగిన ఎన్కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలి

• సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు కార్యదర్శి ఊడుగుల లింగన్న



**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 02:** ములుగు జిల్లా గ్రామం ఏటూరు నాగారం మండలం చెల్పాక గ్రామ సమీపంలో ఏడుగురు మావోయిస్టులను ఎన్కౌంటర్లో చనిపోయినట్లుగా ములుగు పోలీసులు ప్రకటించారు.ఈ ఎన్కౌంటర్ పై గ్రామస్తులు, చనిపోయిన కుటుంబాలు ఇది ఎన్కౌంటర్ కాదని వారిపై విష ప్రయోగం జరిపి పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపినట్లు చెబుతున్నారు. ఎన్కౌంటర్ జరిగిన తర్వాత ఉన్న స్థితిని బట్టి కూడా బూటకపు కౌంటర్లో హత్యాకాండ కొనసాగించినట్లు అనుమానాలు ఉన్నాయి. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూఈ ఎన్కౌంటర్ పై న్యాయవిచరణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. బిజెపి, కాంగ్రెస్ కలిసి ఆపరేషన్ కగార్ కొనసాగించినట్లుగా ఉన్నది.విప్లవ సంస్థలను 2026 నాటికి లేకుండా చేస్తానని మోడీ షా ప్రభుత్వం ప్రకటించింది. చతిస్గడ్ లో ఇప్పటికే 265 మందిని బూటకపు కౌంటర్లలో హత్య చేసింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, పోలీస్ అధికారుల సమావేశం జరిగింది.ఇందులో సీఎం లు పోలీసుల అధికారులు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో విప్లవ సంస్థలను లేకుండా చేయాలని ప్రణాళికను రూపొందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య హక్కుల గ్యారెంటీ ఇచ్చింది. ఒకవైపు ప్రజాస్వామ్య ముసుకు వేసుకొని ఇంకోపక్క బిజెపి పాసిస్తూ ప్రభుత్వంతో కలసి ఆపరేషన్ కగా ర్ లో భాగమై తెలంగాణ రాష్ట్రంలో విప్లవ సంస్థలు లేకుండ నాయకత్వాన్ని చేయుటకు అంతం చేయుటకు పూనుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎన్కౌంటర్లు ఆపాలి. దేశంలో రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలకు అధికారం శాశ్వతం కాదు. ఈ దేశంలో ఆర్థిక అసమానతలు పోవాలనే లక్ష్యంతో సమ సమాజ స్థాపనకై పోరాడుతున్న విప్లవ సంస్థలను బూటక పెన్ కౌంటర్ల చేయటం అత్యంత దుర్మార్గం.విప్లవ సంస్థలది మార్క్సిజం లె నినిజం మావో ఆలోచన విధానంతో పనిచేసే సైదాంతిక భావజాలం. వ్యక్తులను సంస్థలను వివిధ పేర్లతో కొంతకాలం హత్యలు చేయవచ్చు. నిషేధాలు ఎన్ ఐ ఐ, ఉప చట్టాల కింద నిర్బంధాన్ని కొనసాగించవచ్చు కానీ ఈ నిర్బంధాలతో, హత్యాకాండతో విప్లవోద్యమాలను ఆపరని స్పష్టం చేస్తున్నాము. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపితో కలిసి విప్లవ సంస్థలపై చేస్తున్న నరమేధాన్ని ఆపాలి లేకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కాంగ్రెస్ తప్పదని డిమాండ్ చేస్తున్నాం.

# చివరి కార్తీక సోమవారం.. భక్తులతో ఆలయాలు కిటకిట..





**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 02:** మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసన్నాంజనేయ స్వామి శివాలయంలో సోమ వారంఆలయం భక్తులతో కిటకిట లాడుతోంది. సోమవారం తెల్లవారు జాము నుంచి స్వామి వారి అభిషేకాలు జరుగుతున్నాయి. భక్తులు దీపోత్సవాలు చేస్తున్నారు. కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేస్తున్నారు. శివాలయం ప్రధానఅర్చకులు దేవేందర్ శర్మ తెలిపారు సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని మాసాలతో పోలిస్తే కార్తీక మాసం చాలా పవిత్రమైంది. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలతో నెలంతా భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. తెల్లవారుజామునే కార్తీక స్నానమాచరించి.. కార్తీక దీపం వెలిగిస్తారు. కాగా నవంబర్ 2వ తేదీన ప్రారంభమైన కార్తీక మాసం సోమవారం డిసెంబర్ 2 ముగుస్తుంది. చివరి సోమవారం కావడంతో మండలంలోనిఅన్ని గ్రామాల నుండి భక్తులు అయ్యప్ప స్వాములు శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అనంతరం మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వామి యాదగిరి. అయ్యప్పలు కోడి నరసయ్య. సిహెచ్ సంతోష్. వీరన్న. నిమ్మల శ్రీనివాస్. తో పాటు 20 మంది అయ్యప్ప స్వాములు అభిషేకములో పాల్గొన్నారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

# సేవా భావం పెంపొందించుకోవాలి

• స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య





**తొలి అక్షరం/కేసముద్రం,డిసెంబర్ 2:** ప్రతి ఒక్కరు సేవా భావం పెంపొందించుకోవాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు.సోమవారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న జలగం వీరస్వామి ప్రియ శిష్యుడు హుస్నాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ధరావత్ తిరుపతి నాయక్ పాఠశాల హెచ్ఎం కోట కనకయ్య,తన గురువు జలగం వీరస్వామితో కలిసి పాఠశాలలోని 25 మంది ఎస్ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ... ధరావత్ తిరుపతి తన గురువు జలగం వీరస్వామి కోరిక మేరకు విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం దాత తిరుపతిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వారి మిత్ర బృందం రమేష్ నాయక్, శీను నాయక్, భాస్కర్ నాయక్, రాజు నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం దేశబోయిన వెంకన్న,ఎస్.నరేష్ కుమార్,జి.గోపికృష్ణ,టి. భార్గవి,ఎండి ఫాహిమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రుణమాఫీ చేసుడా మా రైతుల సావు సూసుడా ఏదో ఒకటి జరగాలి

• మందుల యాకూబ్ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి





**తొలి అక్షరం/నరసింహులపేట డిసెంబర్ 02:** ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ మండలంలోని 50% మంది రైతులందరికీ అందని ద్రాక్ష గానే మిగిలింది అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు రుణమాఫీ కానీ రైతుల తోటి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూసంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల అర్హత గల రైతులందరికీ రుణమాఫీ శాపంగా మారింది ప్రభుత్వం ప్రకటించిన నాలుగు విడుతలల్లో రెండు లక్షల లోపు ఉన్న 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు ప్రభుత్వం రెండు లక్షలకు పైగా ఉన్న మొత్తాన్ని తిరిగి బ్యాంకులో డిపాజిట్ చేస్తే రుణమాఫీ వర్తిస్తుందని మాయ మాటలు చెప్పి అమాయకమైన రైతుల తోటి నగదు మొత్తం జమ చేసుకుంది కానీ రుణమాఫీ చేయలేదు బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం తోటి ఒకరి ఆధార్ కార్డుకు మరొకరి అకౌంటు నెంబర్ను లింక్ చేయడం వల్ల 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు ప్రభుత్వమేమో రెండు లక్షల లోపు రుణాలు 100% మాఫీ అయింది అని ఈరోజు పత్రికా ప్రకటన చేసింది మరి ఈ 50% మంది రైతులకు రుణమాఫీ కాలేదు దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ప్రభుత్వ తప్పిదాల వల్ల రైతులు నష్టపోవాల్సిందేన? రుణాలు ఇచ్చిన బ్యాంకర్లేమో నోటీసులు జారీ చేస్తున్నారు? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలో భాగంగా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు నరసింహుల పేట మండల కేంద్రంలో 50 శాతం మంది రైతులు రుణమాఫీ కానీ వారు ఉన్నారు తక్షణమే ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి ఇక్కడ రుణమాఫీ కానటువంటి రైతుల డాటాను సేకరించి వారికి రుణమాఫీ చేయాలి లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము రిలే నిరాహార దీక్షలు చేపట్టి అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనుకాడబోము అని హెచ్చరిస్తున్నాము ఈ ప్రభుత్వం మాకు రుణ మాఫీ చేసుడా లేక రైతుల సావు సూసుడా ఏదో ఒకటి తేలాలి అని అన్నారు. రైతు లు భయ మహేష్ రమేష్ సిరి నాయక్ అశోక్ రెడ్డి ఐలయ్య ఈర్య వెంకటయ్య తదితరులు రైతులు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని విద్యార్థినులకు తీవ్ర గాయాలు

• మెదక్ - బొడ్మట్పల్లి రోడ్డుపై వర్షంలో విద్యార్థుల ఆందోళన

• ఆర్టీసి డీఎం నిర్లక్ష్యంపై విద్యార్థుల ఆగ్రహం





**తొలి అక్షరం/పాపన్నపేట, డిసెంబర్ 2:** ఆర్టీసి బస్సు ఢీకొనగా ఇద్దరు కాలేజి విద్యార్థినులకు తీవ్ర గాయాలయిన సంఘటన పాపన్నపేట మండలం నార్సింగి వద్ద సోమవారం జరిగింది. దీంతో ఆర్టీసి డీఎం తీరును నిరసిస్తు పాపన్నపేట వద్ద కాలేజి విద్యార్థులు మెదక్-బోడ్మట్పల్లి రోడ్డుపై రాస్తారోకోకు దిగారు. వర్షంలోను కదలకుండా గంట పాటు ఆందోళన కొనసాగించారు. దీంతో ఇరు వైపులా వాహనాలు ఆగిపోయాయి. పాపన్నపేట పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నార్సింగి గ్రామానికి చెందిన ఆఖిల, విజయ పాపన్నపేట జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు.కాలేజి వచ్చేందుకు నార్సింగి బస్ స్టాప్ వద్ద, తోటి విద్యార్థులతో కలిసి నిల్చున్నారు. ఆదే సమయంలో బొడ్మట్పల్లి నుండి మెదక్ వైపు వెళ్తున్న మెదక్ డిపో ఆర్టీసీ బస్సు వీరిని ఢీకొట్టింది. అఖిల కాలుపై నుండి టైరు వెళ్లడంతో కాలు నుజ్జు నుజ్జు అయ్యింది. విజయకు స్వల్పగాయాలయ్యాయి.స్థానికులు వెంటనే 108కు ఫోన్ చేసి, మెదక్ ఏరియా ఆనుపత్రికి తరలించారు. అఖిల పరిస్థితి సీరియస్గా ఉండడంను హైదరాబాద్ తరలించారు.పావన్నపేట ఏఎస్ఐ నంగన్న కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.**కాలేజీ విద్యార్థుల ధర్నా...** కాలేజి విద్యార్థుల ప్రమాదానికి కారణమైన డ్రైవర్పై చర్య తీసుకోవాలని, కాలేజి, పాఠశాల సమయంలో బస్సుల సంఖ్య పెంచాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు పాపన్నపేటలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహిం చారు. కోరేందుకు పాపన్నపేట, టేక్మాల్ ఏబివిపి కన్వినర్లు ప్రవీణ్,మురళి, ఆధ్వర్యంలో రాస్తారోకో సాగింది.

# హంటర్ రోడ్డులోని తేజస్వని హైస్కూల్లో దారుణం చోటుచేసుకుంది



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 2:** వరంగల్ జిల్లా హంటర్ రోడ్డులోని తేజస్విని హైస్కూల్లో మాలధారణలో ఉన్న ఏడవ తరగతి చదువుతున్న అయ్యప్ప స్వామి భక్తిని మాల ధారణ పై స్కూల్ యూనిఫామ్ ను వేయించిన పాఠశాల యాజమాన్యం మాలలో ఉన్న కన్నస్వామిని అవమానించారంటూ స్కూల్ వద్ద పెద్ద ఎత్తున స్వాముల నిరసన. గురువులందరికీ నమస్కారం మానవ జీవితంలో ఆధ్యాత్మిక భావనలు చాలా ముఖ్యము .దీనివలన పిల్లల్లో సత్యం శాంతి, సహనం ,ధర్మం ,నీతి, న్యాయం అనేవి కేవలం ఆధ్యాత్మిక చింతన ద్వారా మాత్రమే సాధ్యపడతాయి. పిల్లలలో ఇవి ఎంత ఎక్కువగా అలవడితే అంతే గొప్పగా కుటుంబం దేశము బాగుపడతాయి. లేకుంటే చూడకూడని జరగకూడని పరిణామాలు జరుగుతాయి. ఇప్పటికే యువతలో దైవం పైన నమ్మకం ఉండటం లేదు. దాని గురించి పట్టించుకోవడం లేదు. కామ క్రోధ లోభ మదమాత్సర్యములకు లొంగిపోతారు. జీవిత విలువలు తెలుసుకోలేరు. కాబట్టి ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మనసుపెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలి .లేకుంటే ఆచార సంప్రదాయాల పైన నమ్మకం పోతుంది. మన ఆచారం సంప్రదాయం లో ఎంతో సైన్స్ దాగి ఉందని విషయం గురువులైన మీ అందరికీ తెలుసు. మన శాస్త్రాలను సాంప్రదాయంను కాపాడుకునే బాధ్యత మన అందరిదీ.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**తొలి అక్షరం/మహబూబాబాద్ (రాష్ట్ర బ్యూరో) (సాంబ) డిసెంబర్ 02:** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంసందర్భంగా మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ బి రమేష్ ఉత్తమ సేవా అవార్డు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిర్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది రమేష్ మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు రావడం ద్వారా మనమీద ఇంకా ఎక్కువ బాధ్యతతో పని చేయాల్సి వస్తుందని చేస్తున్న పనిని గుర్తించి ఇలాంటి సత్కారాలు పురస్కారాలు అందివ్వడం ద్వారా మరింత రెట్టింపుగా పని చేస్తామని చాలా ఆనందంగా ఉందని తెలియపరిచారు ఇలాంటి పురస్కారాలు జీవితంలో చాలా గుర్తుండిపోతాయని తెలియజేశారు.

# తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ధర్నా






**తొలి అక్షరం/ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, డిసెంబర్ 2:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలంటూ మండల విద్యా వనరుల కేంద్రం ముందు తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ధర్నాను చేపట్టారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. సంఘం పిలుపు మేరకు రెండు రోజులపాటు మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేస్తామని గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖలో మిస్ కో – ఆర్డినేటర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సి ఆర్ పి ఎస్ , ఐ ఈ ఆర్ పి ఎస్ , పి టి ఐ ఎస్ , మెసెంజర్స్ గా , కేజీబీవీ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు . తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులందరికీ సీఎం రేవంత్ రెడ్డి వారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారనీ వెంటనే వాటిని అమలు చేయాలని లేని పక్షంలో టైం స్కేల్ అయిన ఇవ్వాలని కోరారు. అనంతరం ఖమ్మం అర్బన్ ఎంఈఓ కె.వి శైలజ లక్ష్మి కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మిస్ కో ఆర్డినేటర్స్ కే.అనిల్ కుమార్, ఎం.చైతన్య కుమార్, సిఆర్పిఎస్ నుండి కే.బాలకృష్ణ , డి.వీరన్న , ఎన్ రామలింగం, వి.లత, పి టి ఐ ఎస్ నుండి రమాదేవి, ఐ ఈ ఆర్ పి నుండి బి.రాంసింగ్ నాయక్, మెసెంజర్ ఎస్.కె ఇస్మాయిల్ మరియు సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ప్రావీణ్య మేడంతో నాడు నాటిన మొక్కను నేడు సంరక్షణ

- నీళ్లు పోసిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**తొలిఅక్షరం/నెక్కొండ,2:** జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య, నాడు కలెక్టర్ ప్రావీణ్య మేడం తో మేడిపండ్ల మొక్కను తన బాల్య మిత్రులు పనస పండ్ల మొక్కను వారితో నాటడం జరిగింది. నేడు జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా మొక్కలు ఏపుగా పెరగడం కోసం సంరక్షణ చేసి నీళ్లు పోయడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ కాలుష్యం నివారించ డానికి దుర్వాసనను ఆకర్షించుకుని స్వచ్ఛమైన గాలి రావడానికి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు. నాడు నాటిన ఈ మొక్కలు భవిష్యత్ తరాలకు ఫల వృక్షాలు కావాలని మంచి వాతావరణం అందించాలని, భగవంతుని వేడుకుని వన ప్రేమికుడు సమ్మయ్య ప్రజలందరికీ కాలుష్య నియంత్రణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.





# దివ్యంగులకు 6000 పెన్షన్ వెంటనే పెంచాలి

- న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి
- ఫరూఖ్ నగర్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష

**తొలి అక్షరం/షాద్ నగర్ డిసెంబర్ 02:** రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని వికలాంగుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి నేతలు పటం శశిధర్ ,సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజు, శీను , జై స్వరాజ్ పార్టీ మార్ల ఆంజనేయులు మద్దతు ప్రకటించారు.అనంతరం ఆర్డీవో సరితకు వినత వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమపై మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని , ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6000 పెన్షన్ పెంపుకు కాలయాపన చేస్తుందని అవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2011నుండి వికలాంగులకు 300 రూపాయలే పెన్షన్ ఇస్తుందాని ధరల పెరుగుదలకు అనుగుణంగా




పెన్షన్ 3000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. డిసెంబర్లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో 15 శాతం మంది వికలాంగులు ఉన్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని,పెంచన్ 6000 పెంచాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, బ్యాక్ లగ్ పోస్టుల అవకాశాలు కల్పించాలని, ఆర్థిక రుణాలు, ఉపపరికారాలు అందజేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ రంగాల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు వికలాంగులకు



ఇవ్వాలని కోరారు. అదనంగా, వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని, వికలాంగుల విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానం ఏర్పాటు చేయాలని, 2016 ఆర్పిడి చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, షాద్ నగర్ డివిజన్ అద్యక్షుడు శేఖర్ గౌడ్, కృష్ణయ్య,రమేష్, సుగనయ్య, బేబీ కాజు, ఆర్మియన్ శేహీన్, ఓసియా బేగం, సంతోష, సయతి, కుషుమ, మనీలా,మల్లేష్, శ్రీనాథ్, మసూద్, అంజయ్య కిష్టయ్య, అబ్దుల్ గఫీర్, యాదయ్య, శ్రీకాంత్, తదితరుల పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో డ్రగ్స్ అభ్యుసుడ్ పోస్టర్స్ ఆవిష్కరణ ..




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 02:** నెల్లి కుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ యూనిట్ ఆద్వర్యంలో డ్రగ్స్ అభ్యుసుడ్ పోస్టర్ ను ఆవిష్కరించారు.సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్,జిల్లా ఎన్ ఎస్ ఎస్ కన్వీనర్ మర్ప కట్ల అనిల్ కుమార్ ,సిబ్బందితో కలిసి ఆవిష్కరించిన, అనంతరం జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య సూచన మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని కోరారు. అధ్యాపకులు కవిరాజ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామ్మూర్తి, సుధాకర్, బాబు, సతీష్, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ సైదా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ నామ సంకీర్తనలలో శ్రీ రామగిరి జానపద కళాకారులు..



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 02:**అఖండ నామసంకీర్తనల లో శ్రీ రామగిరి జానపద కళాకారులు పాల్గొన్నారు. నెల్లికుదురు శ్రీ రామగిరి జానపద కళాకారులు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆహ్వానం మేరకు,వివేకానంద సాంస్కృతిక సమితి శ్రీరామగిరి అఖండ నామ సంకీర్తనం చేయడానికి సంద సరోజన నేతృత్వంలో 15 మంది బృందంతో కూడిన జానపద కళాకారులు,తిరుపతి వెళ్లి నామ సంకీర్తనలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ జానపద కళాకారులకు అవకాశం కలిగించిన టీటీడీ కోఆర్డినేటర్ కృష్ణమూర్తి,అశోక్ కుమార్ కు వివేక నంద సాంస్కృతిక సమితి సంస్థ అధ్యక్షులు వినోద్ రెడ్డి, కార్యదర్శి కళాధర్ రాజులు ధన్యవాదాలు తెలియ జేశారు.అనంతరం అఖండ నామ సంకీర్తనలో పాల్గొన్న జానపద కళాకారులను అభినందించారు.

# శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి ( స్వయంభు) వారి దేవస్థానంలో ఘనంగా కార్తీక మాస ముగింపు ఉత్సవం

- పాల్గొన్న మంత్రి తుమ్మల

**తొలి అక్షరం/ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్/డిసెంబర్ 2 :** కార్తీక మాసం అంటే హిందువులకి పరమ పవిత్రమైన మాసం కార్తీక మాసం ముగింపు సందర్భంగా గౌరీ పాద్యమిని ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి ( స్వయంభు) వారి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు, శ్రీ స్వామివారి భక్త బృందం తుమ్మలకు ఘన స్వాగతం పలికారు. తుమ్మలను శ్రీ స్వామివారి భక్త బృందం ఆలయ మర్యాదలతో సత్కరించింది. మహిళలు అధిక సంఖ్యలో గౌరీ పౌద్యమి కుంకుమ పూజలో పాల్గొన్నారు. కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులకు పూజా సామాగ్రిని ఉచితంగా దేవస్థానం అందజేసింది. శివుడు, శ్రీమహా విష్ణువులని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి, వారి అనుగ్రహం పొందేందుకు ఈ కార్తీక మాసం కన్నా పవిత్రమైనది మరొకటి లేదని అందుకే ఈ కార్తీక మాసంలో ప్రత్యేకంగా శివాలయాలు, విష్ణువు నెలవైన పుణ్యక్షేత్రాల్లో భగవంతుడిని దర్శించుకొని భక్తులు అనుగ్రహం పొందుతారని అర్చక స్వాములు ఈ సందర్భంగా తెలిపారు. కార్తీక మాసం ముగింపు, పాద్యమి సందర్భంగా ఆలయంలో జరిగిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఖమ్మం అసెంబ్లీ



నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భక్త బృందం అధ్యక్షులు మాడిశేట్టి మదన్ మోహన్ , కొత్త సీతారాములు , నున్న మాధవరావు , సాదు రమేష్ రెడ్డి , కల్వకుంట్ల గోపాల్ , గజ్జల వెంకన్న , బాణాల లక్ష్మణ , శంకర్ నాయక్ , సింగం అంజయ్య , బొమ్మ ఉదయ్ , సాదు శంకర్ , బోజోడ్ల సత్యనారాయణ , సముద్రాల శీను , నల్లపు శ్రీనివాసు , లక్కీ స్వామి , బొమ్మ శీను , శ్రీశైలం , ఎస్కే జాకీర్, చట్టు మంగ, మాడిశెట్టి పద్మావతి, గెల్ల కృష్ణవేణి , వందనపు శీను , గూడపు నాగరాజు, లింగస్వామి, శంకర్, సతీష్ , E.O రామకోటేశ్వరరావు , సదాశివరావు, కృష్ణారావు, వంకాయల రమేష్, మహంకాళి మల్లికార్జున్, మరియు





భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో 9వ తరగతి విద్యార్థిని మహమ్మద్ ఆఫ్రా మొదటి స్థానంలో..



**తొలి అక్షరం/కేసముద్రం, డిసెంబర్ 02:** ప్రజా పాలన వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించినటువంటి వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో 9వ తరగతి విద్యార్థిని మహమ్మద్ ఆఫ్రా మొదటి స్థానంలో నిలవడం జరిగింది. సోమవారం రోజున స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం మీద జిల్లా స్థాయిలో నిర్వహించినటువంటి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి మహబూబాబాద్ జిల్లా డీఈఓ చేతుల మీదుగా బహుమతిని పొందడం జరిగింది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు విద్యార్థినిని మరియు గైడ్ టీచర్ ని అభినందిస్తూ మంగళవారం హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థిని పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించడం జరిగింది.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామడుగు వెంకటాచారి

**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 02:** సోమవారం కేసముద్రం మండలం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ మాధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో కేసముద్రం మండలము మరియు ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి కేసముద్రం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామడుగు వెంకటాచారి మాట్లాడుతూ ప్రధానంగా విశ్వబ్రాహ్మణ కుల సంఘం సభ్యులందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇట్టి పథకాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరడం జరిగింది.ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి సభ్యుడికి ఐదు రోజుల నుండి ఏడు రోజుల వరకు ప్రతి సభ్యుడికి శిక్షణ తరగతులు ఉంటాయని శిక్షణ సమయంలో రోజు ఒక్కంటికి ప్రతి సభ్యుడికి ? 500/- రూపాయలు స్టయిఫండ్ కూడా ఇవ్వడం జరుగుతుంది.శిక్షణ పొందిన ప్రతి సభ్యుడికి ఉచితముగా ? 15000/- రూపాయల విలువ గల కుల వృత్తి పనులకు సంబంధించిన పనిముట్లు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేయడమైనది. మరియు శిక్షణ పొందిన ప్రతి సభ్యుడికి బ్యాంకు ద్వారా మొదటిసారి ? 1.00.000/- లక్ష రూపాయలు వరకు రుణం ఇవ్వడం జరుగుతుంది.ఇట్టి రుణానికి కేవలం 40 పైసల వడ్డీ మాత్రమే చెల్లించవలసి ఉంటుందని 18 నెలల వరకు తీసుకున్న రుణాన్ని మొత్తం కూడా బ్యాంకుకు తిరిగి చెల్లించవలసి ఉంటుందని తెలియజేయడం జరిగింది. కావున ప్రతి సభ్యుడు ఈ పథకాన్ని ఉపయోగించుకొని ప్రతి సభ్యుడు కూడా ఆర్థికంగా ఎదగాలని కోరడం జరిగింది.



## కార్తీక మాస సేవారాధన వనమహోత్సవం

- ముఖ్యఅతిథిగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎల్ ఎన్ కుందూరు వెంకటరెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 02:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి వారి ఆతిథ్యంలో డబ్ల్యూసి డిఐఎస్ టీ సిఓ ఆర్డినేటర్ ఎల్ ఎన్ వి శారద ఆధ్వర్యంలో సోమవారం కార్తీక మాస సేవారాధన వనమహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎల్ ఎన్ కుందూరు వెంకటరెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ..సతీ సమేతంగా విచ్చేసి పూజలో పాల్గొనడం సంతోషకరమని అన్నారు.కార్తీక మాసంలో ప్రతీ రోజు ఒక పండుగలా ఉంటుందని అన్నారు.ఈ మహోత్సవంలో ఎఫ్ వి డి జి ఎల్ ఎన్ చంద్రశేఖర్ ఆర్య దంపతులు, జి ఎ టి మెంబర్ ఎల్ ఎన్ టీ.వెంకట్ రెడ్డి దంపతులు, జీఎస్టీ కోఆర్డినేటర్ ఎల్ ఎన్ ఆర్ రమణారెడ్డి, జిఈటి కోఆర్డినేటర్ హరికిషన్ రెడ్డి, ఎల్ ఎన్ కృష్ణ బజాజ్, ఎల్ఈఓ చైర్ పర్సన్ ఎల్ ఎన్ సుభాష్,డిస్ట్రిక్ట్ లయన్ లీడర్స్,వివిధ క్లబ్ ల పి ఎస్ టి లు, సేవతరుని మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్ నాయకులు...

**తొలి అక్షరం/ఎలిగేడు:** శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణా రావు నివాసంలో సోమవారం రోజున కాల్వశ్రీరాంపూర్ మండలం, ఉషన్నపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ముస్కు శ్రీనివాస్(బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు),ఆవుల తిరుపతి,(మాజీ వార్డు సభ్యులు), బిఆర్స్ పార్టీ నాయకులు పూస సతీష్,మేడి శంకర్, ముస్కె రాజు కుమార్ కు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల అధ్యక్షులు గజానావేనా సదయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు మునీర్,ఈద సత్యనారాయణ రెడ్డి, వేమా రెడ్డి,అశోక్,బద్రి,బాల సమ్మయ్య,రానవేనా రవీందర్,బాల శివ ప్రసాద్,నోముల కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు..



# సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు: మంత్రి తుమ్మల

**● సంక్రాంతి నాడు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన ● 66 కోట్లతో 36 చెరువులు నింపేలా మంచుకొండ ఎత్తిపోతల పథకం రూపకల్పన ● 500 కోట్లతో రఘునాథపాలెం మండల అభివృద్ధికి చర్యలు ● ఆయిల్ పామ్ పంటతో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం ● రఘునాథపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**తొలి అక్షరం/ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్/ డిసెంబర్ 2:** రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామనిరాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులతో శివాయి గూడెం గ్రామం నందు 21 లక్షల 50 వేలతో చేపట్టిన (5) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, పువ్వాడ నగర్ గ్రామం నందు 78 లక్షలతో చేపట్టిన 11 అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మంచుకొండ గ్రామంలో ఒక కోటి 34 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంచుకొండ గ్రామం తో అనేక సంవత్సరాలుగా తనకు పరిచయం ఉందని, ఇక్కడ మంచి నీళ్లు, పాఠశాలలో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో భాగం పంచుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. రైతాంగం, పేద ప్రజల కోసం భగవంతుడు తనకు ఇచ్చిన శక్తి మేరకు కృషి చేస్తున్నానని, ఖమ్మం జిల్లాలో ముందు సాగునీరు, తరువాత రహదారులు, విద్య, వైద్యం అభివృద్ధికి బాధ్యత తీసుకొని, మన ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు ఖమ్మం జిల్లాలో రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన చెరువుల పునరుద్ధరణ, ఎత్తిపోతల పథకం, కాలువల నిర్మాణం చేశామని, చివరకు గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకుని వస్తే తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన ప్రజల రుణం తీర్చుకున్నట్లు అవుతుందని అన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి పెండింగ్ పంపు పనులు పూర్తి చేసి ఎత్తిపోతలను ప్రారంభించామని, కాలువలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. రఘునాథ పాలెం మండలానికి సాగునీరు అందించేందుకు బుగ్గ కాలువ పనులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులను కాంట్రాక్టర్లు చేయలేకపోయారని మంత్రి తుమ్మల తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో ఉన్న చెరువులు త్వరగా నింపేందుకు సాగర్ నీళ్లను అత్యవసరంగా తీసుకొని రావాలని 66 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం శ్రీకారం చుట్టామని, దీని వల్ల 36 చెరువులు నింపేటట్లు రూపకల్పన చేయడం జరిగిందని, ప్రజలు సహకరిస్తే సంక్రాంతి నాటికి పనులకు శంకుస్థాపన చేస్తామని, వేసవి పూర్తయ్యే లోపు ప్రాజెక్టు పూర్తి చేసి చెరువుల నింపే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి తెలిపారు. 500 కోట్లతో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మండలంలోని అంగన్వాడీ భవనాలు నిర్మాణం, పాఠశాలల్లో మౌళిక వస్తువుల కల్పన, ప్రతి ఇంటికి మంచి నీరు, సాగు నీటి వసతి కల్పిస్తున్నామని అన్నారు. మండలంలో రైతులతో చర్చించి పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, ఆయిల్ పామ్ పంటకు కోతులు, అకాల వర్షాల వంటి అనేక సమస్యలు ఉండవని, సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం వస్తుందని అన్నారు.రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని, అర్హులు ఎవరికైనా పథకాలు అమలు కాకపోతే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేస్తున్నామని, డైట్ చార్జీలు, మెస్ చార్జీలు గణనీయంగా పెంచామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యత అందిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎటువంటి అవకతవకలు పాల్పడవద్దని మంత్రి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ..మంచుకొండ గ్రామంలో కోటి 30 లక్షల విలువ గల సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని నాణ్యతతో పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇతర జిల్లాలతో పోల్చితే మన దగ్గర మెరుగైన రోడ్లు ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేసే వీధి దీపాలను గ్రామ పంచాయతీ నిధులతో నిర్వహించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అనవసరంగా పెద్ద వీధి దీపాలు పెడితే పంచాయతీ నిధులు వృధా అవుతాయని అన్నారు. గ్రామాలకు ప్రాధాన్యతగా అవసరమైన అంశాలను గ్రామసభ నిర్వహించి పారదర్శకంగా నిర్ణయించాలని తెలిపారు. పన్నుల నుండి అవసరం ఉన్న పనులను ముందు వరుసలో చేపట్టాలని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రేటర్ వరంగల్ మహా నగర అభివృద్ధిపై కూడా కార్యాలయంలో సమీక్షా సమావేశం

**● పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్, కూడా చైర్మన్, కలెక్టర్, కమిషనర్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్2:** గ్రేటర్ వరంగల్ మహా నగర అభివృద్ధిలో భాగంగా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రఖాళీ చెరువు పూడికతీత,రోడ్ల వేడల్పు,పార్కింగ్,వెజ్ నాన్ వెజ్ మార్కెట్, రెండు పడకల ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నగర్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమీక్షా సమావేశంలో భద్రఖాళీ చెరువు పూడికతీత పనులలో వేగవంతం చేయాలని, వచ్చే వర్షాకాలం నాటికి చెరువు నీటితో ఉండేలా పనులను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.పూడికలో వస్తున్న మట్టి వ్యవసాయ అదారిత రైతులకు అందించేలా చూడాలని కోరారు.చెరువు పునరుద్దరణ పనులలో నిధుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.నగరంలో రవాణా పెరుగుతున్న దృష్ట్యా ప్రధానంగా 5 ప్రధాన రోడ్డులను విస్తరణ చేయాలనీ చర్చించారు. అందులో భాగంగా సీపీఓ కార్యాలయం నుంచి ఎంజీఎం రోడ్డు,హనుమాన్ దేవాలయం నుండి అలంకార్ జంక్షన్ రోడ్డు,కాంగ్రెస్ భవన్ నుంచి కేయూసీ రోడ్డు,అంబేద్కర్ జంక్షన్ నుంచి ఎన్జీవోస్ కాలనీ వరకు రోడ్డు,కాజీపేట జంక్షన్ నుంచి సోమిడి వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని అందుకు అంగుణమైన ప్రణాళికలు సిద్ధం చేయాలనీ నిర్వహించడం జరిగింది.పైలట్ ప్రాజెక్ట్ క్రింద తోలుత ఏంజిఏం నుంచి పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు గల రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించడానికి ప్రణాళికా రూపొందించాలని సూచించారు.నగర సమగ్రభివృద్ధి దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ కి అనుగుణంగా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ అంతరాయలకు ప్రధానంగా మారిన చిరు వ్యాపారుల సముదయాలను ఎకికృతం చేయాలనే ఉద్దేశ్యంతో రూ.9.40కోట్లతో వెజ్ -నాన్ వెజ్ మార్కెట్లను అభివృద్ధి చేసిన తరుణంలో ప్రధాన కూడలిలా వద్ద ఉన్న పండ్ల,పూల, కూరగాయల,మాసం వ్యారులను సమికృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్లలో వ్యాపారం చేసుకునే పటిష్టంగా చర్యలు చేపట్టాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.**సంక్రాంతికి రెండు పడకల ఇల్లు:** పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను సంక్రాంతి పండుగకు అందించేలా సమయ త్తం కావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.అందుకుగాను నియోజకవర్గంలో ఉన్న 26 డివిజన్ లకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి నివేదికలు అందజేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్, ఇరిగేషన్,కూడా, ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

# ఆటో డ్రైవర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 02:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూరులో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా డిసెంబర్7న జరుగు ఆటోల బంద్ పోస్టర్లు విడుదల చేశారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతూ ఫైనాన్స్ కట్టలేక దివాలా తీసిన ఆటో డ్రైవర్స్ 12000 సహాయం చేస్తానన్న హామీ అమలు చేయాలని అన్నారు. మోటార్ వాహన కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో చదువుకున్న నిరుద్యోగ యువకులు బ్రతుకుతెరువు కోసం ఆటో డ్రైవర్లుగా మారి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. వీరిలో అత్యధిక మంది దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల పేద ప్రజలేనని వారిని ఆదుకోకపోతే ఆత్మహత్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో ఆటో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి ఇండ్ల మంజూరు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఓవి చట్ట సవరణ మోటార్ రంగానికి గొడ్డలి పెట్టులా మారిందని దానిని పూర్తిగా ఉపసంహరించు కోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అనేక ఆటో సంఘాలు జేఏసీగా ఏర్పడి డిసెంబర్ 7 తారీఖున జరప తలపెట్టిన ఆటోల బంద్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. టియుసిఏ జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్ ఆటో యూనియన్ నాయకులు చిలక మల్లేష్, యాకూబ్ నాయక్ దినేష్ యాకయ్య ప్రభు సుధాకర్ అశోక్ పాల్గొన్నారు.



---

# సంక్షేమ హాస్టల్ల సందర్శనకు వెళ్ళిన బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్న అధికారులు పోలీసులు

**● తెలంగాణ రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో వరస సంఘటన సంభవించి 48 మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ కారణాలవల్ల చనిపోవడం ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం ● సంక్షేమ హాస్టల్ గురుకుల పాఠశాలలు కళాశాలల పట్ల ప్రభుత్వ సవతి తల్లి ప్రేమ మంచిది కాదు ● రెక్కాడితే డొక్కాడే పేద తల్లిదండ్రుల బిడ్డల ప్రాణాలకు రక్షణ ఏది ● ఆదుకోవడానికి వెళ్లిన ప్రతినిధి బృందాన్ని అడ్డుకుంటారా ● ఉన్నతాధికారుల అనుమతి లేనిదే లోపలికి రానివ్వం సంక్షేమ హాస్టల్లో ప్రిన్సిపాల్ లు సిబ్బంది ● హాస్టల్లో వేరే బిడ్డలో జరుగుతున్న అన్యాయాల్ని వెలికితీయడానికి వెళ్లిన టిఆర్ఎస్ బృందాన్ని గేటు బయటే నిలబెట్టి రానివ్వకుండా అవమానించిన అధికారులు పోలీసులను అడ్డం పెట్టుకొని భయభ్రాంతులకు గురిచేసిన ప్రభుత్వం ● పాఠశాలలో కళాశాల గేట్ల ముందు కూర్చుని నిరసన తెలియజేసిన బీఆర్ఎస్ నాయకత్వం ● ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 02:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో విలేక రుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.నడుస్తున్న మైనార్టీ, కస్తూర్బా సాంఘిక సంక్షేమ తదితర గురుకుల పాఠశాల/ కళాశాలాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్‌తో అనేక మంది విద్యార్థినీ/విద్యార్థులు మరణించడం వరుసగా జరుగుతూ వస్తుంది, అందులో జరుగుతున్నది. అవినీతి అక్రమాలు, పిల్లల ఆత్మహత్యలు , వేధింపులు తదితర సౌకర్యాలు , కాలం చెల్లిన పరుపులు, అరకుర సౌకర్యాలు తదితర అంశాల గురించి తెలుసుకోవడానికి వెళ్ళిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మరియు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులను వెళ్లగా సోమవారం ఆయా కళాశాలల యాజ మాన్యం లోపలికి అనుమతించకుండా , వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండ గేట్లకు తాళం వేసుకొని నిరంకుశంగా ప్రవర్తి ంచిన రేవంత్ రెడ్డి సర్కార్ నిరంకుశత్వం నశించాలని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ ఓయూ విద్యార్థి నాయకుడు రాజేష్ నాయక్ ప్రభుత్వం మీద మండిపడ్డారు..ప్రతినిధి బృందాన్ని లోపలికి అనుమతించకపోవడానికిగల కారణాలు, పిల్లలకు జరుగుతున్న అన్యాయం వారు జీవిస్తున్న విధానం, అభద్రతాభావం అరకొర సౌకర్యాలు భోజనాలు సౌకర్యాలు తదితర అంశాలు బయటికి వస్తే అని రేవంత్ రెడ్డి భయపడి ఇట్లాంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడని భావిస్తున్నాం , త్వరలో వాస్తవాలు బయటకు వస్తే దానిపై తగిన కార్యాచరణతో టిఆర్ఎస్ పేద ప్రజలకు పేద బిడ్డలకు అండగా ఉండి పోరాడుతదని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస రావు, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అంకుల్స్, కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ కల్వకొలను జనార్దన్ రాజు, బిఆర్ఎస్ నాయకులు ధరావత్ జై సింగ్, 13వ ,వార్డ్ కౌన్సిలర్ గుగులోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# సన్‌ఫ్లవర్ బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కీర్తి సురేష్



**తొలి అక్షరం/వరంగల్, డిసెంబర్ 02 :** బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్‌లో అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమ ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి కీర్తి సురేష్‌ను ఎంపిక చేసినట్లు బంగే ఇండియా వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ వినయ్ శ్రీవాస్తవ నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నటి కీర్తి సురేష్ మాట్లాడుతూ మెరుగైన జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ తో ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నానని అన్నారు.